క్లుప్తంగా

పెటాటీఎస్ ప్రధాన కార్యదర్శిగా వడ్డెన్న

మహబూబ్‌నగర్ క్రీడలు: వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం (పెటాటీఎస్) జిల్లా కార్యవర్గ సమావేశాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలోని పద్మావతీకాలనీలో అధ్యక్షుడు జగన్ మోహన్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు వడ్డెన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయనను పలువురు పీఈటీలు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి సాదత్‌ఖాన్, రామేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం రాత్రి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి యువశక్తి ఫౌండేషన్ క్యాలెండర్లు, లోగోను ఆవిష్కరించారు. యువశక్తి ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మధు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి కరుణాకర్, శివ, రాజు, మల్లేష్, శివగంగ తదితరులు పాల్గొన్నారు.

దాయాదుల దాడిలో వ్యక్తికి గాయాలు

మహమ్మదాబాద్: దాయాదులో దాడిలో ఓ వ్యక్తి గాయపడిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పెద్దవార్వాల్‌కి చెందిన ఈడిగి చెన్నయ్య శుక్రవారం ఉదయం రోడ్డుపక్కన ఉన్న తన పొలంలో షాపుకోసం డబ్బాను ఏర్పాటు చేసేందుకు వెళ్లాడు. చదును చేసి పక్కనే ఉన్న తుమ్మ చెట్లను నరికి వేస్తుండగా ఆయన అన్న కుమారులు శ్రీనివాసులు, ఆంజనేయులు కలిసి దాడి చేశారు. దీంతో అతడు గాయపడ్డాడు. పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

అధ్యక్షుడిగా కిష్ట్యానాయక్

హన్వాడ: మండల యూటీఎఫ్ అధ్యక్షుడిగా కిష్ట్యానాయక్ ఎన్నికయ్యారు. జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడిగా సంపత్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా కృష్ణయ్య, మహిళా అధ్యక్షురాలిగా రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలిగా జ్యోతీశ్వరీబాయి ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

హన్వాడ: ఉపాధిహామీలో పనిచేసే కూలీల సమస్యలు పరిష్కరించాలని టీవీవీ, టీఎస్‌డబ్ల్యూయూల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఏడాది పొడువునా పనిచేసినా వేతనాలు ఇవ్వలేదని, పనులు కల్పించలేదని, కార్మికుల జాబ్‌కార్డుల్లో పనిదినాలు అప్‌డేట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీవీవీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెంకటయ్య, మహిళా కార్యదర్శి వెంకటమ్మ, టీఎస్‌డబ్ల్యూయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగయ్య, మాజీ సర్పంచ్ రేవతి, ఏపీఓ హైమావతి, సోషల్‌ఆడిట్ సూపర్‌వైజర్ రవి, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

మహబూబ్‌నగర్ రూరల్: తెలుగుగూడెంకి చెందిన స్వీపర్ మన్యంకొండ అనారోగ్యంతో మృతిచెందారని ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ చౌరస్తాలో మన్యంకొండ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎస్‌ఎం ఖలీల్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, నర్సిములు, భాస్కర్, విజయ్‌కుమార్, నర్సిములుగౌడ్, వెంకటేష్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు 'ఉపాధి' హామీ



దేవరకద్రలో ఉపాధి హామీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న అధికారులు



గంగాపురం నర్సరీలో..



కప్లాపూర్‌లో..



బొక్కలోనిపల్లిలో..

జడ్చర్ల టౌన్: ఉపాధిహామీ పథకం కూలీలకు వరం లాంటిదని అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీపాద్ అన్నారు. శుక్రవారం పథకం ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని గంగాపురం నర్సరీలో వేడుకల్లో పాల్గొని కేక్ కట్‌చేసి కూలీలకు తినిపించారు. కూలీలను సత్కరించారు. ఎంపీడీఓ ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్, కార్యదర్శి శ్రీనివాస్, ఏపీఓ భాస్కర్, ఈసీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి, దేవరకద్ర పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రవీంద్రనాథ్, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈవో సీత్యానాయక్, ఏపీఓ సంజీవ్, సూపరిండెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గండీడ్: డీఆర్‌డీఓ యాదయ్య కప్లాపూర్‌లో కూలీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: ఏపీడీలు జాకియా సుల్తానా, మంజుల, ఎంపీడీఓ జ్యోతి, ఈసీ ఆనంద్, టెక్నికల్ అసిస్టెంట్ కరుణసాగర్, పంచాయతీ కార్యదర్శి భరతసింహారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



కరదీపికలతో విద్యార్థులు



ఉపాధ్యాయులతో డీఈఓ రవీందర్

గండీడ్: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేలా బోధన ఉండాలని డీఈఓ రవీందర్ అన్నారు. శుక్రవారం వెన్నాచేడ్, సల్కర్‌పేట్, బల్సూర్‌గొండ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఉమ్మడి మండలస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు. పదోతరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎఎంఓ శ్రీనివాస్, సీఎంఓ బాలుయాదవ్, సాంఘికశాస్త్రం రాష్ట్రఫోరం అధ్యక్షుడు తరంగపాణి, చెన్నప్ప, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అభ్యాస కరదీపికల పంపిణీ

మహమ్మదాబాద్: మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 1నుంచి 5వ తరగతి విద్యార్థులకు ప్రేరణ అభ్యాస కరదీపికలను పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు అశోక్, ఉపాధ్యాయులు జైపాల్‌రెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు విజయానందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంతాపం తెలిపిన ఎంపీ, మాజీమంత్రి



హన్వాడ: జెడ్పీకోఆప్షన్ మెంబర్ అన్వర్ హుస్సేన్ సోదరుడు ఆబెద్ హుస్సేన్ మృతికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నెశ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం సంతాపం తెలిపారు. మండలకేంద్రంలోని అన్వర్ ఇంటికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించారు. ఎంపీపీ బాల్‌రాజు, పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, నాయకులు సత్యం, జంబులయ్య, శ్రీనివాసులు, కృష్ణార్జున్, పెంటయ్య, నరేందర్, రెహమాన్, ఇంతియాజ్, మోసిన్‌ఖాన్, తదితరులు ఉన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

చిన్నచింతకుంట: దేశవ్యాప్తంగా ఈనెల 16న నిర్వహించే కార్మిక సంఘాల సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు జీఎస్ దేవదానం కోరారు. శుక్రవారం ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డికి సమ్మెనోటీస్ అందజేశారు. కోళ్ల వెంకటన్న, బి. వేణుగోపాల్, సలాం వెంకటన్న ఉన్నారు.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): తెలంగాణ పెన్షనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 4న టీఎన్‌జీఓ భవన్‌లో ఉదయం 8 గంటలకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయిలుగౌడ్, బాల్‌కిషన్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన

మహబూబ్‌నగర్ రూరల్: మహబూబ్‌నగర్ పట్టణ నడిబొడ్డున ఉన్నటువంటి రోడ్లు భవనాల అతిథిగృహాన్ని అభివృద్ధి పేరుతో కూల్చి కొత్తగా చేపలు, మటన్ మార్కెట్‌ను నిర్మించాలని తలపెట్టిన గత ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ శుక్రవారం ప్రజా, కుల సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పూలే- అంబేడ్కర్ జాతర కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నర్సిములు మాట్లాడుతూ కళాశాలల చుట్టుపక్కన, దేవాలయాలకు దగ్గరలో, క్రైస్తవుల సమాధులు పక్కన మటన్, చేపల మార్కెట్ నిర్మించాలని తలపెట్టిన ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. బదులుగా స్టడీ సర్కిల్ గానీ, గ్రంథాలయం గానీ, విద్యా వైజ్ఞానిక కేంద్రం నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత క్రిష్టియన్ దండోరా ఉమ్మడి జిల్లా కన్వీనర్ మామిడి శామ్యూల్, మాలల ఐక్య వేదిక నాయకుడు రఘునాథ్, టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

కోయిల్‌కొండ: వింజామూర్‌లో శుక్రవారం వైఆర్‌జీ కేర్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ కృష్ణ పలు సూచనలు చేశారు. అప్రమత్తంగా ఉండాలని వివరించారు. డీఆర్‌పీ శ్రీకాంత్‌రెడ్డి, లింక్‌వర్కర్ చిన్నయ్య, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కందుల ధర రూ.9,859

దేవరకద్ర: పట్టణంలోని మార్కెట్ యార్డులో శుక్రవారం జరిగిన టెండర్లలో కందులు క్వింటాల్‌కు గరిష్టంగా రూ.9,839, కనిష్టంగా రూ.9,839గా ధరలు లభించాయి. అలాగే ఆముదాలు క్వింటాల్‌కు గరిష్టంగా రూ.5,402, కనిష్టంగా రూ.5,370 చొప్పున పలికాయి. మార్కెట్‌కు 200 బస్తాల ఆముదాలు, వంద బస్తాల కందులు అమ్మకానికి వచ్చాయి.

'గావ్‌చలో అభియాన్' విజయవంతం చేద్దాం

జడ్చర్ల టౌన్: గావ్‌చలో అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం నుంచి నిర్వహించనున్నామని.. విజయవంతం చేద్దామని బీజేపీ జిల్లా కోఆర్డినేటర్ పడాకుల బాలరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యక్రమంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లటం ద్వారా వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో వారి మద్దతు కూడగట్టాలన్నారు. పట్టణ అధ్యక్షుడు సామల నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి సామల నర్సింహులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణయ్య పాల్గొన్నారు.

గెజిటెడ్ హోదా కల్పించాలి

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): రాష్ట్రంలోని వివిధ శాఖల్లో పని చేసే సూపరింటెండెంట్ హోదా ఉన్న వారికి గెజిటెడ్ హోదా కల్పించాలని... తెలంగాణ సూపరింటెండెంట్ గెజిటెడ్ హక్కుల పోరాట సంఘం నాయకుడు జగదీశ్వర్ శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్‌చేశారు. ఏపీలో అన్ని శాఖల్లో పని చేస్తున్న సూపరింటెండెంట్లను గెజిటెడ్‌హోదా కల్పించినట్లు తెలిపారు. హోదా కోసం ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని వివరించారు. త్వరలో సంఘం విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని తెలిపారు.

బెల్టుషాపుల నిర్వహణపై కేసు

జడ్చర్ల టౌన్: పోలేపల్లిలో బెల్టుషాపులు నిర్వహిస్తున్న ఇరువురిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు. శుక్రవారం గ్రామంలో చేసిన దాడుల్లో నిర్వాహకులు చంద్రయ్య, అబ్దుల్ సలీం పట్టుబడినట్లు వివరించారు.

భూమి కబ్జాపై విచారణ చేపట్టాలి

నవాబుపేట: తప్పుడు ధ్రువీకరణతో మండల కేంద్రలో భూమిని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని నవాబుపేట నాయకులు తహసీల్దార్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఆంజనేయులు, సత్యం, నర్సింహ, వెంకటయ్య తదితరులు వినతిపత్రం అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకుడు తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి భూమి పట్టా పొందారని ఆరోపించారు. అలాగే అన్యాక్రాంతమైన భూమిని పేదలకు అందించాలని కోరారు.

పార్లమెంట్ స్థానానికి సంజీవ్ ముదిరాజ్ దరఖాస్తు



స్టేషన్ మహబూబ్‌నగర్: పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేయడానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సంజీవ్ ముదిరాజ్ శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30 ఏళ్ల నుంచి సామాన్య కార్యకర్తగా పార్టీ పటిష్టత కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరారు.

'క్రషర్' ఏర్పాటుపై విచారణ చేపట్టాలి



తహసీల్దార్‌తో మాట్లాడుతున్న చౌడూర్ రైతులు, ప్రజాప్రతినిధులు

నవాబుపేట: గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన క్రషర్ మిషన్ విషయంలో అధికారులు విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని చౌడూర్ ప్రజలు డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో గోడు చెప్పుకొన్నారు. మిషన్‌ను తొలగించాలని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. గ్రామానికి దగ్గరగా ఉన్నా కొందరు అధికారులు నాలుగు కిలో మీటర్ల దూరం ఉందని తప్పుడు ధ్రువీకరణ చేశారని వాపోయారు. కాగా తహసిల్దార్ మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ రైతులకు న్యాయం చేసేలా కృషి చేస్తానని అన్నారు. త్వరలో మిషన్ దగ్గరకు యంత్రాంగంతో వచ్చి పూర్తి విచారణ చేస్తామని పేర్కొన్నారు. ఎంపీటీసీ గోపీకృష్ణ, మాజీ సర్పంచ్ చిన్నయ్య, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ప్రారంభమైన మర్దాన్ అలీషా దర్గా ఉర్సు



విద్యుత్ దీపాల వెలుగులో దర్గా

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం షాసాబ్‌గుట్టలోని హజ్రత్ సయ్యద్ మర్దాన్ అలీషా రహెమతుల్లా అలై దర్గా 98వ ఉర్సు శుక్రవారం నుంచి ప్రారంభమైంది. ఏటా కులమతాలకతీతంగా దర్గాలో ఉర్సు జరుగుతోంది. దర్గాలో గుస్లేషరీఫ్ (జలాభిషేకం) నిర్వహించారు. శనివారం గంధోత్సవం జరగనుంది. 4న దీపారాధన, ఖవ్వాలి ఏర్పాటు చేయనున్నారు. 5న ఖత్మే ఖురాన్ నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తారు. దర్గా పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ రజాక్‌షాఖాద్రీ ఆధ్వర్యంలో భక్తులకోసం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. వేడుకలకు జిల్లా కేంద్రంతోపాటు హైదరాబాద్, నారాయణపేట, గద్వాల, షాద్‌నగర్, నాగర్ కర్నూల్, జడ్చర్ల, అచ్చంపేట, మహారాష్ట్ర, కర్నాటక తదితర ప్రాంతాల నుంచి భక్తులు దర్గాను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు.

తెగిపడిన విద్యుత్ తీగ : తప్పిన ప్రమాదం



మహమ్మదాబాద్: వెంకట్‌రెడ్డిపల్లికి విద్యుత్ సరఫరా చేసే 11కేవీ వైరు తెగిపడింది.. కాగా త్రుటి పెద్ద ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళ్తే.. గేట్ దగ్గర నుంచి గ్రామానికి రోడ్డు పొడవునా విద్యుత్ లైను ఏర్పాటు చేశారు. కొంత కాలంగా లైనుకు చెట్టు తగులుతూ.. అప్పుడప్పుడు సరఫరాలో అంతరాయం కలిగినా అధికారులు పట్టించుకోలేదు. కాగా చెట్లు తాకుతుండడంతో మూడురోజులుగా మంటలు చెలరేగాయి. ప్రజలు సిబ్బందికి తెల్పినా స్పందించలేదు. ఈ క్రమంలోనే శుక్రవారం మధ్యాహ్నం వైరు తెగి నడిరోడ్డుపై పడి దాదాపు అరగంటపాటు మంటలు చెలరేగాయి. దీంతో వాహనాలు రోడ్డుపై ఆగిపోయాయి. కాగా సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యమే ఘటనకు కారణమని చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరారు.

ఎస్‌ఐలకు ఘన సన్మానం



మూసాపేటలో ఎస్‌ఐలను సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అడ్డాకుల: మూసాపేట ఎస్‌ఐగా సుజాత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఇక్కడ పని చేస్తున్న కె.శ్రీనివాసులు ఉండవెల్లికి బదిలీ అయ్యారు. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌ఐ సుజాత, బదిలీపై వెళ్తున్న ఎస్‌ఐ శ్రీనివాసులును యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎన్‌ఎస్‌యూఐ మండలాధ్యక్షుడు రవి, సతీష్‌రెడ్డి, తాజోద్దీన్, శెట్టిశ్రవణ్ తదితరులు సత్కరించారు.

బాలానగర్: ఎస్‌ఐగా తిరుపాజీ మండలకేంద్రంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తిరుపాజీ మీడియాతో మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు నెలకొల్పేందుకు కృషిచేస్తానని తెలిపారు. కాగా ఇదివరకు విధులు నిర్వహించిన శ్రీనివాసులు సీసీఎస్‌కు బదిలీపై వెళ్లారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



మిడ్జిల్: వల్లభ్‌రావుపల్లిలో శుక్రవారం నాబార్డ్, ఏపీజీవీబీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకులో ఉండే స్కీమ్స్, బీమాయోజన పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శంకర్, నాబార్డు సిబ్బంది మహేష్, వినోద్, మాజీ సర్పంచ్ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: గంగాపురంలో గ్రామీణ వికాస్ బ్యాంక్, నాబార్డు సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. మేనేజర్ వీరేష్, ఫీల్డ్ ఆఫీసర్ మహేష్‌బాబు, రమేష్, ఎఫ్‌ఎల్‌సీ కౌన్సిలర్ సురేష్ రెడ్డి, కళాజాతబృందం విజయ్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి



అడ్డాకుల: బూత్‌స్థాయిలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరముందని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. వర్నెలో శుక్రవారం యూత్ బూత్ కమిటీని ఏర్పాటు చేశారు. 159వ బూత్‌నకు బాల కిష్టయ్యను ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం శరత్‌కుమార్‌రెడ్డిని నాయకులు సత్కరించి అభినందించారు. మాజీ సర్పంచ్ బంగారయ్య, మలేందర్ రెడ్డి, జనార్దన్‌రెడ్డి, మన్సూర్ విజయకుమార్‌శెట్టి, మన్నెంరెడ్డి, వినోద్‌శెట్టి, చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.

భూమిని పరిరక్షించండి

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులో 10శాతం భూమి అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని కాలనీ వాసులు అనంతకిషన్ తదితరులు కమిషనర్ మహమూద్‌షేక్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. అట్టి స్థలంలో బోర్డులు ఏర్పాటు చేయాలని విన్నవించగా.. చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.

వ్యవసాయ కార్మికులపై చిన్నచూపు

మహబూబ్‌నగర్ న్యూటౌన్: గ్రామీణ వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కె.మోహన్ ఆరోపించారు. శుక్రవారం సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 2047 నాటికి పూర్తిగా ఆర్థిక అసమానతలు రూపుమాపుతామన్న ప్రభుత్వం అందుకు విరుద్ధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం సరికాదని ఆరోపించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులతోనే గుర్తింపు



కౌకుంట్లలో..



మాచన్‌పల్లి తండాలో..



మిడ్జిల్‌లో పదవీకాలం పూర్తిచేసుకున్న పాలకవర్గానికి సన్మానం

సాక్షినెట్‌వర్క్: ప్రజాప్రతినిధులకు అభివృద్ధి విషయంలో మంచిగా పనిచేస్తే..చిరస్థాయిగా గుర్తింపు వస్తుందని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాజాపూర్ మండలం తిరుమలాపూర్‌లో సర్పంచ్‌గా పదవీ కాలం పూర్తిచేసుకున్న మహిపాల్‌రెడ్డి, పాలకవర్గం సభ్యులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. తాహెర్, భీమయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కౌకుంట్లలో సర్పంచ్‌గా పనిచేసిన స్వప్నకు గ్రామస్తులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. వారి దంపతులను ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీ కిష్టన్న తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్, ఎంపీపీ సుదర్శన్, తహసీల్దార్ రాజునాయక్, ఎంపీడీఓ సాయిలక్ష్మి, ఎంపీఓ అనురాధ, ఎంపీటీసీ గౌస్, మాజీ సర్పంచ్ రాధిక, పద్మ, ఉస్మాన్, శేఖర్, రాధ, నాగమ్మ, భారతమ్మ, ఆంజనేయులు, పాల్గొన్నారు.

నవాబుపేట పరిధిలోని కొండాపూర్‌లో బాధ్యతలు పూర్తిచేసుకున్న బోజమ్మ, యాదయ్య దంపతులను గ్రామస్తులు సన్మానించారు.

మాచన్‌పల్లి తండాలో సర్పంచ్ పదవీకాలం పూర్తిచేసుకున్న శ్రీనునాయక్, ఎంపీటీసీ సభ్యుడు మోతీలాల్, ఉప సర్పంచ్ మోతిలాల్‌తో పాటు వార్డు సభ్యులను తండా వాసులు ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి సరోజ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతలు తీసుకున్న ప్రత్యేక అధికారులు



సాక్షినెట్‌వర్క్: సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిపోవడంతో జిల్లాలోని వివిధ గ్రామాలకు ప్రత్యేక అధికారులను కేటాయించగా శుక్రవారం పలువురు బాధ్యతలు చేపట్టారు. మిడ్జిల్లో ఆయా గ్రామాలకు ఏడీఏ వెంకటేష్, పీఆర్ఏఈ అర్షత్, ఎంపీడీఓ సాయిలక్ష్మి, తహసీల్దార్ రాజునాయక్, ఏఓ సిద్దార్థ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ లావణ్య, ఎంపీఓ అనురాధను కేటాయించారు.

అడ్డాకుల, మూసాపేట మండలాల పరిధిలో వేముల, కొమిరెడ్డిపల్లిలో ప్రత్యేకాధికారి రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బందిని గ్రామస్తులు సత్కరించారు.

ఉమ్మడి గండేడ్ వ్యాప్తంగా 49 పంచాయతీల్లో ప్రతి ఒక్కరూ మూడు గ్రామాల చొప్పున పరిపాలనా బాధ్యతలు తీసుకున్నారు. కౌకుంట్లలో భాస్కర్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. దేవరకద్రలో ప్రత్యేక అధికారిగా జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి రవీంద్రనాథ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, సూపరిండెంట్ శ్రీనివాసరావు, ఈవో సీత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు. హన్వాడ మండలంలోని కిష్టంపల్లిగేట్ తండాలో ఎంపీడీఓ ధనుంజయగౌడ్ బాధ్యతలు తీసుకోగా స్థానికులు ఘనంగా సత్కరించారు.